# సంఖ్యా కాండము 33వ అధ్యాయము

## ప్రయాణములు మజిలీలు

1 మోషే అహరోనుల వలన తమ తమ సేనల చొప్పున ఐగుప్తుదేశములోనుండి బయలుదేరివచ్చిన ఇశ్రాయేలీయులు చేసిన
ప్రయాణములు ఇవి. 2 మోషే యెహోవా సెలవిచ్చిన ప్రకారము, వారి ప్రయాణములనుబట్టి వారి సంచారక్రమములను వ్రాసెను. వారి
సంచారక్రమముల ప్రకారము వారి ప్రయాణములు ఇవి. 3 మొదటి నెల పదునయిదవ దినమున వారు రామెసేసులోనుండి ప్రయాణమై
పస్కా పండుగకు మరునాడు వారి మధ్యను యెహోవా హతము చేసిన తొలిచూలుల నందరిని ఐగుప్తీయులు పాతిపెట్టుచుండగా ఇశ్రా
యేలీయులు ఐగుప్తీయులందరి కన్నుల యెదుట జయోత్సాహముతో బయలుదేరి వచ్చిరి. 4అప్పుడు ఐగుప్తీయుల దేవతలకు యెహోవా
తీర్పు తీర్చెను. 5 ఇశ్రాయేలీయులు రామెసేసులో నుండి బయలుదేరి సుక్కోతులో దిగిరి. 6 సుక్కోతులో నుండి వారు బయలుదేరి
అరణ్యపు కడనున్న ఏతాములో దిగిరి. 7 ఏతాములోనుండి బయలుదేరి బయల్సెఫోను ఎదుటనున్న పీహహీరోతుతట్టు తిరిగి మిగ్దోలు
ఎదుట దిగిరి. 8పీహహీరోతులోనుండి బయలుదేరి సముద్రమధ్య నుండి అరణ్యములోనికి చేరి ఏతాము అరణ్యమందు మూడు దినముల
ప్రయాణముచేసి మారాలో దిగిరి. మారాలో నుండి బయలుదేరి ఏలీముకు వచ్చిరి. 9 ఏలీములో పన్నెండు నీటిబుగ్గలును డెబ్బది యీత
చెట్లును ఉండెను; అక్కడ దిగిరి. 10 ఏలీములోనుండి వారు బయలుదేరి ఎఱ్ఱ సముద్రమునొద్ద దిగిరి. 11 ఎఱ్ఱసముద్రము నొద్దనుండి
బయలుదేరి సీను అరణ్యమందు దిగిరి. 12 సీమ అరణ్యములో నుండి బయలుదేరి దోపకాలో దిగిరి. 13 దోపకాలో నుండి బయలు
దేరి ఆలూషులో దిగిరి. 14 ఆలూషులో నుండి బయలుదేరి రెఫీదీములో దిగిరి. అక్కడ జనులు త్రాగుటకై నీళ్లు లేకపోయెను.
15 రెఫీదములోనుండి బయలుదేరి సీనాయి అరణ్యమందు దిగిరి. 16 సీనాయి అరణ్యమునుండి బయలుదేరి కిబ్రోతు హత్తావాలో దిగిరి.
17 కిబ్రోతుహత్తావాలో నుండి బయలుదేరి హజేరోతులో దిగిరి. 18 హజేరోతులోనుండి బయలుదేరి రిత్మాలో దిగిరి. 19 రిత్మాలో
నుండి బయలుదేరి రిమ్మోను పారెసులో దిగిరి. 20 రిమ్మోను పారెసులో నుండి బయలుదేరి లిబ్నాలో దిగిరి. 21 లిబ్నాలో నుండి
బయలుదేరి రీసాలో దిగిరి. 22 రీసాలో నుండి బయలుదేరి కెహేలాతాలో దిగిరి. 23 కెహేలాతాలో నుండి బయలుదేరి షాపెరు కొండ
నొద్ద దిగిరి. 24 షాపెరు కొండ నొద్దనుండి బయలుదేరి హరాదాలో దిగిరి. 25 హరాదాలో నుండి బయలుదేరి మకెలోతులో దిగిరి.
26 మకెలోతులో నుండి బయలుదేరి తాహతులో దిగిరి. 27 తాహతులో నుండి బయలుదేరి తారహులో దిగిరి. 28 తారహులో నుండి
బయలుదేరి మిత్కాలో దిగిరి. 29 మిత్కాలో నుండి బయలుదేరి హష్మోనాలో దిగిరి. 30 హష్మోనాలో నుండి బయలుదేరి మొసేరోతులో
దిగిరి. 31మొసేరోతులో నుండి బయలుదేరి బెనేయాకానులో దిగిరి. 32 బెనేయాకానులో నుండి బయలుదేరి హోర్హగ్గిద్గాదులో దిగిరి.
33 హోర్హగ్గిద్గాదులో నుండి బయలుదేరి యొత్బాతాలో దిగిరి. 34 యొత్బాతాలో నుండి బయలుదేరి ఎబ్రోనాలో దిగిరి. 35 ఎబ్రోనాలో
నుండి బయలుదేరి ఎసోన్గెబెరులో దిగిరి. 36ఎసోన్గెబెరులో నుండి బయలుదేరి కాదేషు అనబడిన సీను అరణ్యములో దిగిరి. 37 కాదేషులో
నుండి బయలుదేరి ఎదోము దేశముకడనున్న హోరు కొండ దగ్గర దిగిరి. 38 యెహోవా సెలవిచ్చిన ప్రకారము యాజకుడైన అహరోను
హోరు కొండనెక్కి, ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములోనుండి బయలుదేరి వచ్చిన నలువదియ సంవత్సరమున అయిదవ నెల మొదటి
దినమున అక్కడ మృతినొందెను. 39 అహరోను నూట ఇరువది మూడేండ్ల యీడుగలవాడై హోరు కొండమీద మృతినొందెను.
40 అప్పుడు దక్షిణదిక్కున కనానుదేశమందు నివసించిన అరాదురాజైన కనానీయుడు ఇశ్రాయేలీయులు వచ్చిన సంగతి వినెను.
41 వారు హోరు కొండనుండి బయలుదేరి సల్మానాలో దిగిరి. 42 సల్మానాలో నుండి బయలుదేరి పూనొనులో దిగిరి. 43 పూనొనులో
నుండి ఓబోతులో దిగిరి. 44 ఓబోతులోనుండి బయలుదేరి మోయాబు పొలిమేర యొద్దనున్న ఈయ్యె అబారీములో దిగిరి. 45 ఈయ్యె
అబారీములో నుండి బయలుదేరి దీబోనుగాదులో దిగిరి. 46 దీబోనుగాదులో నుండి బయలుదేరి అల్మోను దిబ్లాతాయిములో దిగిరి.
47 అల్మోను దిబ్లాతాయిములో నుండి బయలుదేరి నెబోయెదుటి అబారీము కొండలలో దిగిరి. 48 అబారీము కొండలలో నుండి
బయలుదేరి యెరికో దగ్గర యొర్దానుకు సమీపమైన మోయాబు మైదానములలో దిగిరి. 49 వారు మోయాబు మైదానములలో
బెత్యేషిమోతు మొదలుకొని ఆబేలు షిత్తీమువరకు యొర్దానుదగ్గర దిగిరి.

**Numbers 33** : ***Encampments of the Israelites.*** 33:1 These *are* the journeys of the children of Israel, which
went forth out of the land of Egypt with their armies under the hand of Moses and Aaron. 33:2 And Moses wrote their goings out
according to their journeys by the commandment of the LORD: and these *are* their journeys according to their goings out. 33:3
And they departed from Rameses in the first month, on the fifteenth day of the first month; on the morrow after the passover the
children of Israel went out with an high hand in the sight of all the Egyptians. 33:4 For the Egyptians buried all *their* firstborn,
which the LORD had smitten among them: upon their gods also the LORD executed judgments. 33:5 And the children of Israel
removed from Rameses, and pitched in Succoth. 33:6 And they departed from Succoth, and pitched in Etham, which *is* in the
edge of the wilderness. 33:7 And they removed from Etham, and turned again unto Pi-hahiroth, which *is* before Baal- zephon:

and they pitched before Migdol. 33:8 And they departed from before Pi-hahiroth, and passed through the midst of the sea into the wilderness, and went three days' journey in the wilderness of Etham, and pitched in Marah. 33:9 And they removed from Marah, and came unto Elim: and in Elim *were* twelve fountains of water, and threescore and ten palm trees; and they pitched there. 33:10 And they removed from Elim, and encamped by the Red sea. 33:11 And they removed from the Red sea, and encamped in the wilderness of Sin. 33:12 And they took their journey out of the wilderness of Sin, and encamped in Dophkah. 33:13 And they departed from Dophkah, and encamped in Alush. 33:14 And they removed from Alush, and encamped at Rephidim, where was no water for the people to drink. 33:15 And they departed from Rephidim, and pitched in the wilderness of Sinai. 33:16 And they removed from the desert of Sinai, and pitched at Kibroth-hattaavah. 33:17 And they departed from Kibroth-hattaavah, and encamped at Hazeroth. 33:18 And they departed from Hazeroth, and pitched in Rithmah. 33:19 And they departed from Rithmah, and pitched at Rimmon-parez. 33:20 And they departed from Rimmon-parez, and pitched in Libnah. 33:21 And they removed from Libnah, and pitched at Rissah. 33:22 And they journeyed from Rissah, and pitched in Kehelathah. 33:23 And they went from Kehelathah, and pitched in mount Shapher. 33:24 And they removed from mount Shapher, and encamped in Haradah. 33:25 And they removed from Haradah, and pitched in Makheloth. 33:26 And they removed from Makheloth, and encamped at Tahath. 33:27 And they departed from Tahath, and pitched at Tarah. 33:28 And they removed from Tarah, and pitched in Mithcah. 33:29 And they went from Mithcah, and pitched in Hashmonah. 33:30 And they departed from Hashmonah, and encamped at Moseroth. 33:31 And they departed from Moseroth, and pitched in Bene-jaakan. 33:32 And they removed from Bene-jaakan, and encamped at Hor-hagidgad. 33:33 And they went from Hor-hagidgad, and pitched in Jotbathah. 33:34 And they removed from Jotbathah, and encamped at Ebronah. 33:35 And they departed from Ebronah, and encamped at Ezion-gaber. 33:36 And they removed from Ezion-gaber, and pitched in the wilderness of Zin, which *is* Kadesh. 33:37 And they removed from Kadesh, and pitched in mount Hor, in the edge of the land of Edom. 33:38 And Aaron the priest went up into mount Hor at the commandment of the LORD, and died there, in the fortieth year after the children of Israel were come out of the land of Egypt, in the first *day* of the fifth month. 33:39 And Aaron *was* an hundred and twenty and three years old when he died in mount Hor. 33:40 And king Arad the Canaanite, which dwelt in the south in the land of Canaan, heard of the coming of the children of Israel. 33:41 And they departed from mount Hor, and pitched in Zalmonah. 33:42 And they departed from Zalmonah, and pitched in Punon. 33:43 And they departed from Punon, and pitched in Oboth. 33:44 And they departed from Oboth, and pitched in Ije-abarim, in the border of Moab. 33:45 And they departed from Iim, and pitched in Dibon-gad. 33:46 And they removed from Dibon-gad, and encamped in Almon-diblathaim. 33:47 And they removed from Almon-diblathaim, and pitched in the mountains of Abarim, before Nebo. 33:48 And they departed from the mountains of Abarim, and pitched in the plains of Moab by Jordan *near* Jericho. 33:49 And they pitched by Jordan, from Beth- jesimoth *even* unto Abel-shittim in the plains of Moab.

## కనాను దేశనివాసులందరిని వెళ్లగొట్టి ఆ దేశమును స్వాస్థ్యములుగా పంచుకొనవలెను.

50 యెరికోయొద్ద, అనగా యొర్దానుకు సమీపమైన మోయాబు మైదానములలో యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను.
51 – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – మీరు యొర్దానును దాటి కనాను దేశమును చేరిన తరువాత 52 ఆ దేశనివాసులందరిని
మీ యెదుటనుండి వెళ్లగొట్టి, వారి సమస్త ప్రతిమలను నాశనముచేసి వారి పోతవిగ్రహములనన్నిటిని నశింపచేసి వారి ఉన్నత స్థలముల
నన్నిటిని పాడుచేసి53 ఆ దేశమును స్వాధీనపరచుకొని దానిలో నివసింపవలెను; ఏలయనగా దాని స్వాధీనపరచుకొనునట్లు ఆ దేశమును
మీకిచ్చితిని. 54 మీరు మీ వంశముల చొప్పున చీట్లువేసి ఆ దేశమును స్వాస్థ్యములుగా పంచుకొనవలెను. ఎక్కువ మందికి ఎక్కువ
స్వాస్థ్యమును తక్కువమందికి తక్కువ స్వాస్థ్యము ఇయ్యవలెను.ఎవని చీటియే స్థలమున పడునోవానికి ఆ స్థలమే కలుగును. మీ తండ్రుల
గోత్రముల చొప్పున మీరు స్వాస్థ్యములు పొందవలెను.55 అయితే మీరు మీ యెదుట నుండి ఆ దేశనివాసులను వెళ్లగొట్టనియెడల,
మీరు వారిలో ఎవరిని ఉండనిచ్చెదరో వారు మీ కన్నులలో ముండ్లుగాను మీ ప్రక్కలలో శూలములుగాను ఉండి, మీరు నివసించు
ఆ దేశములో మిమ్మును బాధపట్టెదరు. 56 మరియు నేను వారికి చేయ తలంచినట్లు మీకు చేసెదనని వారితో చెప్పుము.

***The Canaanites to be destroyed.*** 33:50 And the LORD spake unto Moses in the plains of Moab by Jordan *near* Jericho, saying, 33:51 Speak unto the children of Israel, and say unto them, When ye are passed over Jordan into the land of Canaan; 33:52 Then ye shall drive out all the inhabitants of the land from before you, and destroy all their pictures, and destroy all their molten images, and quite pluck down all their high places: 33:53 And ye shall dispossess *the inhabitants* of the land, and dwell therein: for I have given you the land to possess it. 33:54 And ye shall divide the land by lot for an inheritance among your families: *and* to the more ye shall give the more inheritance, and to the fewer ye shall give the less inheritance: every man's *inheritance* shall be in the place where his lot falleth; according to the tribes of your fathers ye shall inherit. 33:55 But if ye will not drive out the inhabitants of the land from before you; then it shall come to pass, that those which ye let remain of them *shall be* pricks in your eyes, and thorns in your sides, and shall vex you in the land wherein ye dwell. 33:56 Moreover it shall come to pass, *that* I shall do unto you, as I thought to do unto them.